ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 209 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | గురువారం 07- 11 - 2024 | వెల - 2 | Digital Edition



# చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ..

## ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు ఆమోదం

## పిఠాపురం హెడ్ క్వార్టర్ గా పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ

## జ్యుడీషియల్ అధికారుల రిటైర్మెంట్ వయసు 61కి పెంపు

### కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయాలు

ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం.

ఏపీ జీఎస్టీ సవరణ బిల్లుకు అంగీకారం.

ఏపీ ఎక్సైజ్ సవరణ ఆర్డినెన్స్, ఏపీ రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ ఇన్ ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ ఆర్డినెన్స్ కు ఆమోదం.

కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీని కుప్పం హెడ్ క్వార్టర్ గా నాలుగు మండలాలు, ఒక మున్సిపాలిటీని కవర్ చేస్తూ ఏర్పాటు చేయడానికి ఆమోదం.

పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీని పిఠాపురం హెడ్ క్వార్టర్ గా ఏర్పాటుకు అంగీకారం.

అమరావతి (రిపబ్లిక్ న్యూస్):

-మిగతా 2లో

# ఆంగ్లో -ఇండియన్స్ సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

మంత్రి ఫరూక్ ను కలిసిన ఏడు రాష్ట్రాల ప్రతినిధుల బృందం

2లో



అమరావతి నవంబర్ (రిపబ్లిక్ న్యూస్):

రాష్ట్రంలో ఉన్న ఆంగ్లో ఇండియన్స్ కుటుంబాల సంక్షేమానికి, వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

అమరావతి నవంబర్ (రిపబ్లిక్ న్యూస్):


ఇటీవల అమెరికాలో లోకేశ్ పర్యటన

లోకేశ్ టూర్ గ్రాండ్ సక్సెస్ అయిందన్న మంత్రులు

లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని కితాబు

2లో



# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

- కబ్జాదారులు బెదిరింపులు

- ఎమ్మెల్యే, కలెక్టర్ వెంటనే స్పందించాలి: ప్రజలు

### అధికారులకు సమాచారం అందిన స్పందన కరువు

2లో

నందికొట్కూరు నియోజకవర్గం, మండల కేంద్రమైన పాములపాడు లో ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకునే నాథుడే కరువైపోయారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని పత్రికా మీడియాలు అధికారులకు సమాచారం అందించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు అధికారులు నిర్లక్ష్య వైఖరి వహించడం చూస్తుంటే ఆశ్చర్యానికి గురవుతుందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే... గత కొన్ని సంవత్సరాల కిందట ఓ వ్యక్తి బతుకుతెరువు కోసం పారుమంచాల గ్రామం నుంచి పాములపాడు గ్రామానికి వచ్చి వడ్రంగి పనిచేసేవారు. కుటుంబ నివాసం కోసం కొంతమంది వ్యక్తుల సహకారంతో కెసి కెనాల్ కాల్వ, కేజీ రోడ్డు కు సంబంధించిన స్థలంలో పూరి గుడిసె ఏర్పాటు చేసుకున్నారు. అలా కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఈ భూమి మాది అంటూ ప్రచారం నిర్వహించారు. అప్పట్లో అధికారులు స్పందించి ఇది కేసీ కెనాల్ మరియు కేజీ రోడ్డుకు సంబంధించిన స్థలమని నిర్ధారించి వారిని అక్కడ నుంచి ఖాళీ చేయించారు. తల్లిదండ్రులు చనిపోయిన కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ స్థలం మాది అంటూ ఇద్దరు కొడుకులు ప్రచారం నిర్వహించారు. రేకుల షెడ్డు, ఓ రేకుల షాపు ఏర్పరచుకున్నారు. ఏకంగా నేడు ఓ వ్యాపారికి సెంటు నాలుగు లక్షల ఇరవై వేల చొప్పున అమ్ముకోవడం జరిగిందని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

పాములపాడు నవంబర్ 6 రిపబ్లిక్ న్యూస్):



# సీఎం చంద్రబాబుపై అభ్యంతరకర పోస్టు...

# వెంకట్రామిరెడ్డి అనే వ్యక్తి అరెస్ట్

ఏపీ సీఎం చంద్రబాబుపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై గుంటూరు డీఎస్పీ జయరాం ప్రసాద్ స్పందించారు.

చంద్రబాబు ఫొటోను మార్ఫింగ్ చేసి ఫేస్ బుక్ లో పెట్టారని వెల్లడించారు. ఈ మేరకు వెంకట్రామిరెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని వివరించారు. అతడిని కోర్టులో హాజరుపరిచామని తెలిపారు. కోర్టు నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించిందని డీఎస్పీ వెల్లడించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**చంద్రబాబు ఫొటో మార్ఫింగ్**

**ఫేస్ బుక్ లో పోస్టు**

**వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు**

**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చొరవతో చిరు వ్యాపారులకు భరోసా



### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు తెలిపిన చిరు వ్యాపారులు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06. (రిపబ్లిక్ న్యూస్):** ):నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డును, ఆసుపత్రి రోగులను నమ్ముకొని జీవిస్తున్న 27 కుటుంబాల చిరు వ్యాపారుల కళ్ళలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆనందం నింపారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డు పుట్ ఫాత్ ను ఆక్రమించి ప్రయాణికులకు, ఆసుపత్రి రోగులకు ఆటంకం కలిగిస్తున్నారని ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు చిరు వ్యాపారుల తాత్కాలిక రేకుల షెడ్లు, తోపుడు బండ్లను రెండు నెలల క్రితం తొలగించారు.

దీంతో నిరుపేద 27 కుటుంబాల భాధితులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని నెల రోజుల క్రితం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో కలిసి తమ గోడు చెప్పుకున్నారు. మీ సమస్య ఎంపీ శబరి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. గత నెల 26 తేదీన టీడీపీ సభ్యత్వం నమోదు ప్రారంభం కోసం నంద్యాలకు వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసి ఆసుపత్రి ముందున్న నిరుపేద చిరు వ్యాపారులు తమ గోడు చెప్పుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకొని చాలీ చాలని, అర్ధాకలితో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు అంగల్లు తొలగించడంతో అనేక కష్టాలు పడుతున్నామని, న్యాయం చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపీ శబరి భాధితుల ముందే నంద్యాల మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెండెంట్, జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణా లకు ఫోన్ చేసి భాదితుల కష్టాలు వివరించి వారికీ న్యాయం చేయాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన జిల్లా ఎస్. పి ఆదిరాజ్ సింగ్ రాణా భాధితులు సోమవారం తన కార్యాలయంకు వచ్చి తనను కలవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి చెప్పారు. ఎంపీ శబరి చెప్పిన మేరకు జిల్లా ఎస్. పి ని కలువగా అన్ని వివరాలు



అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్ పి రోడ్డు ప్రయాణికులకు, ఆసుపత్రి రోగులకు ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా, రేకుల షెడ్లు వేయకుండా తోపుడు బండ్లు పెట్టుకోవాలని చెప్పడంతో తాము అంగీకరించి ఆసుపత్రి ముందు ఎవరికీ ఇబ్బంది లేకుండా చిరు అంగల్లు పెట్టుకొని కుటుంబ పోషణ జరుపుకుంటున్నామని, మాకు సహకరించిన జిల్లా ఎస్. పి కి, ప్రత్యేక చొరవ తీసుకొని మా నిరుపేదలకు అండగా నిలిచిన మా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నామని ఆసుపత్రి ముందు ఉన్న చిరు అంగల్ల నాయకులు షేక్ మాసమ్ వలి, కురువ రాముడు, బజ్జీల బాషా, టెంకాయల శివ తదితరులు బుధవారం తెలిపారు.

# గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల ధర్నాకు తరలి రండి...

### గిరిజన సంఘ నేతలకు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పిలుపు

### గిరిజన గురుకుల ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలీ

### గురుకుల ఉపాధ్యాయులకు అణచివేసేందుకు ప్రభుత్వ కుట్ర....

### ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్



**నంద్యాల అక్టోబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్):** విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న గిరిజన గురుకులాల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల ధర్నాకు గిరిజన ప్రజా సమాఖ్య సంపూర్ణ మద్దతు తెలుపుతూ ధర్నాలో పాల్గొంటున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున గిరిజనులు, వివిధ సంఘ నేతలు ప్రతి ఒక్కరు పాల్గొని వారికి అండగా నిలిచి ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించేంతవరకు పోరాటం సాగించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ గిరిజనులకు జిపిఎస్ కార్యాలయం నుండి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ అర్ధాకలితో 15 ఏళ్లుగా గురుకులాల్లో చాలీచాలని జీతాలతో విద్యాబోధన అందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణగా నిలిచిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం మెగా డీఎస్సీ నుంచి మినహాయించాలని కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్స్ గా కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో గిరిజన గురుకులాల్లో మాత్రమే ఔట్సోర్సింగ్ విధానం అమలు అవుతుందని, గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలల్లో దాదాపు 15 ఏళ్లుగా 1633 మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని గుర్తు చేశారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోయినా ఎన్నో ఏళ్లుగా గురుకులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చే బహుమతి ఇదేనాని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల పైన పడాల్సింది పోయి పోస్టులను మెగా డీఎస్సీలో భర్తీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదన్నారు. అదే జరిగితే వారంతా బ్రతుకుతెరువు కోల్పోయి రోడ్డున పడే ప్రమాదం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, వివిధ గిరిజన సంఘ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న ధర్నాలో పాల్గొని గిరిజన ఉపాధ్యాయుల గౌరవం నిలబెట్టాలన్నారు.

# భగవద్గీతను ఆచరిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం.







### డాక్టర్ పార్థసారథి ఆదోని శాసనసభ్యులు.

**ఆదోని, నవంబర్ 6, రిపబ్లిక్ న్యూస్ ::**
తితిదే అందిస్తున్న భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాద పంపిణీ అభినందనీయం.

భగవద్గీతను ఆచరిస్తే ఉన్నస్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోగలమని , ఇది నా జీవితంలో చూసిన అద్భుతమైన పరిణామమని, ఆదోని శాసన సభ్యులు డాక్టర్ పార్థసారథి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని , విద్యార్థులకు భగవద్గీతను మన జీవితానికి ఎలా అన్వయం చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు సిద్ధదేవర మఠం పీఠాధిపతులు దత్త దేవర స్వామీజీ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి, ఎన్. భీమిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసన్న గౌడ, భాజపా జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, చిన్న బసప్ప, భీమ లింగారెడ్డి, ఆర్.సోమిరెడ్డి, సత్యనారాయణ, పులికాండప్ప, సురేశ్ బాబు, రాధారెడ్డి, అరుణా రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బందితో పాటు స్వచ్ఛంద ధార్మిక సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



### ఆసుపత్రి అద్దాలను పగులగొడుతున్న అగ్నిమాపక సిబ్బందీ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీధర్కు గాయాలు, శివకుమార్, రోగి బంధువు

### ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం..

**నంద్యాల క్రైం, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):** రూ. కోటికి పైగా ఆస్తి నష్టం తప్పిన పెను ప్రమాదం. నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ లోని శ్రీకరి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం జరగడంతో రూ. కోటికి పైగా ఆస్తి నష్టం జరగడంతో పెను ప్రమాదం తప్పిందని అగ్నిమాపక జిల్లా సహాయ అధికారి యోగేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాలు ఉన్నాయి. శ్రీకరి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ఐసీయూలో ఉన్న ఫ్రిజ్లో ఎలక్ట్రికల్ షాట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాప్తి చెందాయి. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెందడంతో ఆసుపత్రిలోని రోగులు సిబ్బంది బయటకు పరుగులు తీశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీధర్, మరో ఇద్దరు బయటకు రావడం ఆలస్యం కావడంతో వీపులకు కొంత మేరకు గాయాలు అయ్యాయి. వారిని వెంటనే స్థానికులు మరో ఆసుపత్రికి తరలించారు. అగ్నిమాపక అధికారులకు ఉదయం 8.36 నిమిషాలకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక అధికారి యోగేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో రెండు అగ్నిమాపక వాహనాలతో, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఆసుపత్రి బయటి భాగంలో ఉన్న అద్దాని పగులగొట్టి పొగ వెళ్లాలే చేశారు. అదే మార్గం ద్వారా అగ్నిమాపక సిబ్బంది, అధికారులు లోపలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆసుపత్రిలో ఐసీయూ, ఆసుపత్రి థియేటర్ పరికరాలు, పర్నిచర్ కాలిపోవడంతో సుమారుగా రూ. కోటికి పైగా నష్టం వాటిల్లింటుందని ఆసుపత్రి నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఆసుపత్రికి ఎలాంటీ బీమా, వైద్య పరికరాలకు కూడా ఎలాంటి బీమా సౌకర్యాలు లేవని సమాచారం. ఆసుపత్రికి అగ్నిమాపక అధికారుల ఐసియూ, ఆసుపత్రి థియేటర్ పరికరాలు, పర్నిచర్ కాలిపోవడంతో సుమారుగా రూ. కోటికి పైగా నష్టం వాటిల్లింటుందని ఆసుపత్రి నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఆసుపత్రికి ఎలాంటీ బీమా, వైద్య పరికరాలకు కూడా ఎలాంటీ బీమా సౌకర్యాలు లేవని సమాచారం. ఆసుపత్రికి అగ్నిమాపక అధికారుల నుంచి 2021 నుంచి 2026 వరకు ఎన్వోసీ ఉందని వైద్యాధికారులు తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుతు రోగులకు ఎలాంటీ గాయాలు కాని ప్రమాదం జరగలేదని చెప్పడం గమనార్హం.

**తప్పిన పెను ప్రమాదం...** శ్రీకరి మల్టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్, సరల్ సర్జన్ ఇద్దరు కలిసి నడుపుతున్నారు. అపార్టుమెంట్లో షెల్లార్పైన మొదటి అంతస్తులో సగం భాగం ఆసుపత్రి, సగం భాగం మోర్ సూపర్ మార్కెట్ ఉంది. రెండో అంతస్తులో పూర్తిగా అసుపత్రి ఉంది. అందులో సగం భాగం ఐసీయూ, సగం భాగం జనరల్ సర్జన్ విభాగం ఉంది. మంటలు వ్యాపించిన సమయంలో రోగుల సంఖ్య 6 మంది మాత్రమే ఉండటంతో వెంటనే అందరూ బయటకు పరుగులు తీశారు. శస్త్రచికిత్స చేయించుకున్న వారు అలస్యంగా బయటకు రావడంతో వారికి కొంత మేరకు గాయాలు అయ్యాయి. మంటలు కింది అంతస్తులో ఉన్న మోర్ సూపర్ మార్కెట్కు వ్యాపించి ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదం జరిగేది. ఆసుపత్రిలో కూడా ఎక్కువ సంఖ్యలో రోగులు లేకపోవడం పెను ప్రమాదం తప్పింది.

**ప్రాణాలతో ఎలా బయట పడ్డామో తెలియడం లేదు శివకుమార్, రోగి బంధువు.** మాది గోనగండ్ల. మా బంధువైన శ్రీధర్కు కడుపునొప్పి శస్త్రచికిత్సను గత రెండు రోజుల కిందట చేయించాం. ఉదయం ఉన్నట్లు ఉండి %×% కరెంట్ పోయింది. దీంతో ఒక్కసారిగా రిసెప్షన్ నుంచి పెద్దగా మంటలు వ్యాప్తి చెందాయి. నేను ఎలా బయటకు వచ్చానో నాకే తెలియదు. మా పేషంట్ శ్రీధర్కు బ్యాటిళ్లు పెట్టారు. వాటిని తొలగించడానికి సిబ్బంది కూడా లేరు దీంతో బయటకు వెళ్లడానికి అలస్యం కావడంతో వీపున కొంత మేరకు కాలింది. ఆ వైద్యుడికి సంబంధించిన మరో ఆసుపత్రికి తరలించారు.



# ప్రభుత్వం నుంచి వచ్చిన మినుము చిరు సంచులను రైతులకు ఉచితముగా పంపిణీ చేసిన పాములపాడు మండల అగ్రికల్చర్ ఏఈఓ-మద్దిలేటి



**పాములపాడు నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలోని, అన్ని గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఉచితంగా చిరు మినుము సంచులను బుధవారం అగ్రికల్చర్ ఏఈఓ- మద్దిలేటి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏఈఓ- మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి రైతుకు 4 కేజీల ఒక ప్యాకెట్ వీబీఎన్-8 రకం విత్తనంను అందించామన్నారు. 2 సంవత్సరాల నుంచి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఈ రకం విత్తనం చీడ పీడలను తట్టుకొని, అధిక దిగుబడి ఇస్తుందని పేర్కొన్నారు. ప్రయోత్మకంగా రెండు సంవత్సరాల క్రితమే నిర్ధారణ అయ్యిందన్నారు. కాగా క్షేత్రస్థాయిలో విస్తరింప చేయాలని రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మినుము సాగు చేస్తున్న రైతులు, వారు సాగు చేసే విత్తనంతో పాటు కొంత మేర వీబీఎన్ రకం సాగు చేయాలని, వాటి మధ్య తేడా గమనించాలని సూచిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా 1537 ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ లు-గాయత్రీ, చాంద్ భాషా, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాం గుల సంక్షేమమే లక్ష్యం

### బిజ్జం సుబ్బారెడ్డి.



**బండి ఆత్మకూరు, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్):-** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే దివ్యాంగుల సంక్షేమ సంఘం లక్ష్యం అని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో విభిన్న ప్రతిభావంతుల ఆవాస కేంద్ర నంద్యాల జిల్లా డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రతిభావంతుల గుర్తింపు, వారికి అవసరమైన పరికరాలను అందించడం కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలపరిషత్ అభివృద్ధి అధికారి దస్తగిరి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి విద్యా, ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించడంతోపాటు, వారికి సామాజికంగా గౌరవప్రదమైన జీవనశైలి లభించే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చెయ్యాల్సిన అవసరం ఉందని తెలిపారు. బండి ఆత్మకూరు అంతే కాకుండా వారికి దినస రిజీవిత కార్యక్రమంలో భాగంగా వారికికనీస అవసరాలైన ట్రై సైకిళ్లు, బాటరీ వాహనాలు, చెక్క కర్రలు,వినికిడి యంత్రాలు,లాప్ టాప్ లు, గుర్తింపు కార్డులు ప్రభుత్వం నంద్యాల జిల్లా విభిన్న ప్రతి భా వంతు ల పునరా వాస కేంద్రం ద్వారా మంజూరు చెయ్యడం సంతోషకర విషయం అని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల కొరకు మా సహాయ సహకారములు అందిస్తామని భరోసా కల్పించారు.డి డి ఆర్ సి స్పెషల్ ఎడ్యుకేటర్

నాగరాజు, మొబిలిటీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,లింగ మోహన్ రెడ్డి,దానం బాబు, రమీజాభి నాగమ్మ దస్తగిరి, రామలింగం వెంకటసుబ్బయ్య రమేష్ నాగేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు - సిపియం



**కర్నూలు, నవంబర్ 6, రిపబ్లిక్ న్యూస్. ::**

కర్నూలుకార్పొరేషన్ పరిధిలోని 37 వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలో పైప్ లైన్ పగిలిపోయి ఉల్చాలకు పోయే మెయిన్ రోడ్ లో చేరడం వల్ల సిమెంట్ రోడ్డు రెండు వైపులా గుంతలుగా ఏర్పడి ప్రాంతాన్ని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు నగర నాయకులు జమ్మన్న, వార్డు కార్యదర్శి అబ్దుల్ రహిమాన్ , గుర్రప్ప , అబ్దుల్లా స్థానిక కార్యకర్తలతో కలిసి పర్యటించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీకర్ సెక్షన్ కాలనీ మెయిన్ రోడ్డులో రోజు వందలాదిమంది ప్రయాణికులు వెళుతున్న ఈ రోడ్డులో ప్రజలు ప్రమాదాలకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ అధికారులకు కానీ ఆర్ అండ్ బి అధికారులకు గానీ ఏమాత్రం పట్టడం లేదని అన్నారు వెంటనే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని మెయిన్ రోడ్ లో పగిలిపోయిన పైప్లైన్ ను మరమ్మత్తులు చేయాలని, ఆర్ అండ్ బి అధికారులు పాడైపోయిన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని లేదంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

## కప్పట్రాళ్ల యురేనియం తవ్వకాల పై ప్రతిపక్ష పార్టీ దుష్ప్రచారం.

### ...ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేక త తీసుకురావడం కోసమే వైసిపి నేతలు అబద్ధపు ప్రచారం.. ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు, నవంబర్ 6, రిపబ్లిక్ న్యూస్. ::** కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాలు చేపడుతున్నారని ప్రతిపక్ష పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో ఆరోపించారు.. కేవలం ప్రభుత్వం పై ప్రజల్లో

వ్యతిరేకత తీసుకురావలన్న దురుద్దేశంతోనే వై.సీ.పి నాయకులు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.. యురేనియం లభ్యత, పరిశోదన కోసం ఎలాంటి బోర్ల తవ్వకాలు జరగడం లేదని ఎం.పి స్పష్టం చేశారు.. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని , వదంతులు, అసత్య ప్రచారలను నమ్మవద్దని కప్పట్రాళ్ల ప్రజల తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు..

## కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లో యురేనియం తవ్వకాలు ఏమి లేవు...



### ఎలాంటి వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు. ఎలాంటి తవ్వకాలు జరగడం లేదు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్.

**కర్నూలు క్రైం, నవంబర్ 6, రిపబ్లిక్ న్యూస్ ::** దేవనకొండ మండలం , కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుపక్కల గ్రామాలలో యురేనియం లభ్యత, పరిశోధన కోసం ఎలాంటి బోరు తవ్వకాలు జరగడం లేదని జిల్లా కలెక్టర్ తెలియజేశారని, కర్నూలు జిల్లా ఎస్పీ జి . బిందు మాధవ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ విషయాన్ని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ చుట్టుపక్కల గ్రామ ప్రజలు గమనించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని జిల్లా ఎస్పీ కోరారు.

ఎలాంటి వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మొద్దని సూచించారు.

ఎవరైనా ఈ విషయాన్ని అనవసరంగా ప్రజలను భయాందోళనకు గురిచేసే వారిపై, సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వైసీపీకి షాక్...

### వైసిపి 4 వార్డు కౌన్సిలర్ టిడిపిలో చేరిక వైసీపీకి నంద్యాలలో ఎదురుగాలులు

**నంద్యాల నవంబర్ 6 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల 4 వార్డ్ టిడిపి ఇంచార్జ మజీద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్పిపి 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రేజ్ నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారి సమక్షంలో టీడీపీలో చేరిక వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి

ఫిరోజ్ ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు వైసీపీని వీడే పరిస్థితికి వైసిపి పార్టీ దిగజారిందని , వైసిపి పార్టీ నాయకులని కార్యకర్తలను విస్మరించిందని వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు . కాబట్టి వారి ఆత్మ అభిమానం చంపుకొని వైసీపీలో పని చేయలేక 4 వార్డ్ కౌన్సిలర్ తబ్రేజ్ టిడిపిలో చేరారన్నారు టిడిపిలో వారికి సూముచిత స్థానం కల్పించి ప్రజలకు మంచి పరిపాలన అందించి నంద్యాలను అభివృద్ధి చేస్తామన్నారు . అదేవిధంగా కౌన్సిలర్ తబ్రేజ్ మరియు 4 వార్డ్ టిడిపి నాయకులు కలిసికట్టుగా పనిచేసే తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని రానున్న మున్సిపల్ ఎలక్షన్లో నంద్యాల ని క్లీన్ షిప్ చేయాలని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు దియ్యాల రంగ ప్రసాద్ , హరి , మిద్దె ఉసేని , ఉప్పరి సురేష్ కుమార్ , అక్బర్ , స్వామి నాయక్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు




# విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు-ఎం.ఎల్.ఎ



**పాణ్యం (రిపబ్లిక్ న్యూస్):** పాఠశాల విద్యా అనంతరం ఉన్నత విద్యలో నైపుణ్యాత్మ క విద్యను అభ్యసించి సమాజానికి, భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి తెలిపారు

ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం గతంలో దాతలు ఇచ్చిన స్థలాన్ని వివిధ రకాలుగా అనేక భవన సముదాయాల నిర్మాణం నేటి వరకు జరుగుతూ ఉంది. అయితే పాఠశాల మైదానాన్ని ఇంతవరకే ఉంది అంటూ సరిహద్దురేఖలు గీసి కంచెను ఏర్పాటు చేయడంపై పాఠశాల సిబ్బంది, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. బుధవారం మొట్టమొదటిసారిగా డిగ్రీ కళాశాల ఏర్పాటైన మూడవ బ్యాచ్ పరిచయ వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు, ప్రజలు తమ ప్రసంగంలో పాఠశాల మైదానాన్ని కబ్జా దారుల నుండి పరిరక్షించాలని ఎమ్మెల్యేకు పదేపదే విజ్ఞప్తి చేసి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ విద్య కోసం ఏర్పాటైన స్థలాలను, దేవాలయ స్థలాలను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అందుకోసం అధికారులు తమ వంతుగా రికార్డులను పరిశీలించి వాటి సరిహద్దు స్థలాలను గుర్తించి తెలియజేస్తే వారు ఆ స్థలాలను పరిరక్షించుకుంటారని తెలిపారు.

2022- 23 విద్యా సంవత్సరంలో ప్రారంభమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేటికీ రెండు న్నర సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రెండవ సంవత్సరం చదువుతున్న బీకాం విద్యార్థులు ముగ్గురికి పాఠశాల కళాశాలలో వృధాగా పడి ఉన్న డెస్కను గుర్తించి వాటిని మరమ్మత్ ల నిమిత్తము వారి ప్రదర్శించిన నైపుణ్యాలకు మెచ్చుకొని కళాశాల సిబ్బంది సిఫారసు మేరకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి చేతులమీదుగా ముగ్గురు విద్యార్థులకు నగదును పంపిణీ చేశారు. రానున్న కాలంలో ఓర్వకల్లు మండలం పరిశ్రమల హబ్బుగా తయారవుతుందని అందులో నైపుణ్యం కలిగినటువంటి వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

డిగ్రీ కళాశాలలో తాజాగా మూడో బ్యాచ్ విద్యార్థులు చేరుతున్న సందర్భంగా పరిచయ వేదిక ఏర్పాటు చేయడంలో స్థానిక ప్రజలకు ఎంతో అవగాహన కల్పించినట్లు అయింది. కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి చొరవతో మూడో బ్యాచ్ అడ్మిషన్ల కొరకు జరిగిన పొరపాటున గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి



తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సంబంధిత విద్యా కమిషనర్ కు ఫోన్ చేసి మా నియోజకవర్గంలో కళాశాలను ఉండేందుకు అడ్మిషన్లు తీసుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మూడో సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. తన నియోజకవర్గంలో జరుగుతున్న పొరపాట్లను వెంటనే తమ దృష్టికి తీసుకుని వచ్చి పరిస్థితిలను పరిష్కరించేందుకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో నంద్యాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ, పాణ్యం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణ, ఉన్నత పాఠశాల హెచ్ఎం మేరీ సునీత, సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఎంపిటిసిలు రంగా రమేష్, విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి రమణ మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి లాయర్ బాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యం

### వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం
### ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలి
### : నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అక్టోబర్ 6 ( రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల టౌన్ 40 వార్డులో నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్స్యూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని



రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పటాన్ హర్షద్ , మునియార్ నవాజ్ , అబ్బాస్ , దర్గా జాఫర్ , దర్గా జాహిద్ , పఠాన్ జాకీర్ , మునం , యూసుఫ్ , జగ్గను , మొహధర్ , షాహిన్ షా , అశోక్ , ఎల్లయ్య , అమీర్ , కామిని మల్లికార్జున , అయూబ్ , కిషన్ సెట్ , సునీల్ , ఫారుక్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాచరచన- వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు, పోలీసు పిల్లలకు, పోలీసులకు నగదు బహుమతులను అందజేత



### జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు

**నంద్యాల క్రైం, నవంబర్ 6, (రిపబ్లిక్ న్యూస్) :** జిల్లాలోని వివిద పాఠశాలలో, కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు,సబ్ డివిజన్ స్థాయిలో ఎంపికైన సిబ్బందికి, పోలీసు కుటుంబాలలోని పిల్లలకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో "సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర" అనే అంశం మీద వ్యాచరచన, వకృత్వ పోటీలు, జిల్లాలోని పోలీసులకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్లు" అనే అంశం మీద వ్యాచరచన, వకృత్వ పోటీలు నిర్వహించిన విషయము అందరికీ విధితమే ఇందులో గెలుపొందిన విజేతలకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు బుధవారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు చేతులమీదుగా నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుంచి దేశ భద్రత కొరకు సమాజంలో ప్రజల రక్షణ కొరకు పోలీసులు, సైనికులు ప్రాణాలు అర్పిస్తున్నారని వారి ప్రాణ త్యాగం వలన మనం సురక్షితంగా జీవిస్తున్నామని అలాంటి వారిని స్మరించుకొనడం మన భాధ్యత అని,పోలీసులు ప్రజలకు(సమాజానికి) చేయుచున్న సేవలు విధ్యార్థి దశలోనే అవగాహన కల్పించి పోలీసులు ప్రజలకు(సమాజానికి)మరింత చేరువ కావాలనే సదుద్దేశంతో, వారిలోని విజ్ఞానాన్ని వెలికి తీయుటకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని,పోలీసుల బాధ్యతలు వారుచేయు విధులు మొదలగునవి మీరందరూ తెలుసుకొని ఉంటారని ఆశిస్తూ మీరు బాగా చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి మీ తల్లిదండ్రులకు మనిషి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మరియు పోలీసులు వృత్తినైపుణ్యం చూపుతూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు. అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ మొదటి బహుమతి 5000 వేల రూపాయలు, రెండవ బహుమతి 3000 వేల రూపాయలు, మూడవ బహుమతి 2000 వేల రూపాయలు అందజేశారు.

**గెలుపొందిన విజేతల వివరాలు**

పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్లు అనే అంశంపై పోలీసు సిబ్బంది వ్రాసిన వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి సూర్య ప్రతాప్ నాయక్ జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్

రెండవ బహుమతి వెంకటన్న చాగలమర్రి పోలీస్ స్టేషన్

మూడవ బహుమతి వై.కళాజ్యోతి నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్

పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్లు అనే అంశంపై పోలీసు సిబ్బంది పాల్గొన్న వకృత్వ పోటీలో మొదటి బహుమతి దాదా పీరయ్య ఆర్ముడు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ నంద్యాల

రెండవ బహుమతి ఇంతియాజ్ ఆర్మ్యూర్ రిజర్వ్ పోలీస్

మూడవ బహుమతి చక్రధర్ బేతంచెర్ల పోలీస్ స్టేషన్

పోలీసు సిబ్బంది యొక్క పిల్లలు పాల్గొన్న సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే వ్యాసరచన పోటీలో మొదటి



స్థానం సాత్విక్, రెండవ బహుమతి హిమవర్ష, మూడవ బహుమతి రూపశ్రీ .పోలీసు సిబ్బంది యొక్క పిల్లలు పాల్గొన్న సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే వకృత్వ పోటీలోలి

మొదటి బహుమతి కళ్యాణిభారతి

రెండవ బహుమతి యశ్వంత్ రెడ్డి

మూడవ బహుమతి హుస్సేన్ భాష

కాలేజీ విద్యార్థులు పాల్గొన్న సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే వ్యాసరచన పోటీలోలి

మొదటి బహుమతి అయేషా ఆదిత్యా జూనియర్ కాలేజ్ ఆత్మకూరు

రెండవ బహుమతి భవిత శ్రీ గోస్పాడు

మూడవ బహుమతి .సునయన బండిఆత్మకూరు జూనియర్ కాలేజ్.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కార్తీక మాసములో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 06(రిపబ్లిక్ న్యూస్) :** కార్తీక మాసము సందర్భముగా ప్రతీ సోమవారము ఓంకారము, మహానంది, భోగేశ్వరము, యాగంటి, కాల్వబుగ్గలకు ప్రత్యేక బస్సులు నడపబడునని డిపో మేనేజర్ గంగాధర్ తెలిపారు.అదేవిధముగా నంద్యాల జిల్లాలలోని అన్ని డిపోల నుండి శ్రీశైలమునకు ప్రతీ ??? మరియు సోమవారంలలో బస్సులు నడుపబడును.కార్తీకపౌర్ణమి సందర్భముగా 15.11.24 తేదిన అరుణాచలమునకు (%=०%.1750/- )ప్రత్యేక బస్సును నడుపబడును. భక్తులు బ్యాచ్ లుగా ముందుకు వస్తేవారి కోసం సంబంధిత డిపోల నుండి ప్రత్యేక బస్ సర్వీసును ఏర్పాటు చేస్తాము.

ప్యాకేజి టూర్ క్రింద ఒకే రోజులో పంచ శైవ క్షేత్రాలకు ప్రతీ ఆది మరియు సోమవారంలలో నడుపబడును.

నంద్యాల నుండి మహానంది, ఓంకారం, భోగేశ్వరము, యాగంటి, కాల్వబుగ్గ కు నడుపబడును. ఉదయము నంద్యాల డిపో నుండి 06.00 గం.లకు బయలుదేరి రాత్రి 09.00 గం.లకు నంద్యాల డిపో చేరును .చార్జి 500/-

కోవెలకుంట్ల నుండి కన్నేతీర్థం, నయనాలప్ప, ఓంకారం, మహానంది, యాగంటి లకు బస్సులు నడుపబడును. ఉదయము నంద్యాల డిపో నుండి 06.30 గం.లకు బయలుదేరి రాత్రి 08.30 గం.లకు కోవెలకుంట్ల డిపో చేరును . చార్జి 500/-

అదేవిధముగా శబరిమలకు వెళ్ళుట కొరకు భక్తులు బ్యాచ్ లుగా వస్తే అద్దెప్రాతిపదికన బస్సులను ఇవ్వబడును.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com